TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 58 | శనివారంవారం 12-10-2024 | పేజీలు : 5 | వెల :4/-


# పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యం

- ఇందిరమ్మ కలలుగన్న రాజ్య స్థాపనకు అడుగులు
- 150 కోట్లతో అధునాత స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణం
- శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ వెల్లడి
- ఒకే రోజు 28 చోట్ల భూమి పూజ మహోత్సవం
- సమీకృత గురుకులాల నిర్మాణాలకు శంకుస్థాపన
- షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గులో సీఎం రేవంత్
- లక్ష్మీపురంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- పాన్గెల్లులో మంత్రి పొంగులేటి.. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి
- హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ



2

**హైదరాబాద్ :** పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిదశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనుంది. ఇక ఈ 28 ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు.



# యుద్ధాలతో తీవ్ర నష్టాలు

- నరేంద్ర మోడీ

- లావోస్ ఈస్ట్ ఆసియా సమ్మిట్‌లో ప్రధాని మోదీ
- ఈ యుద్ధాలతో నష్టపోతున్నది సౌత్ దేశాలే
- ఉగ్రవాదంతోనూ శాంతికి పెను ప్రమాదం
- కలిసికట్టుగా ఎదుర్కొంటేనే మానవళికి మనుగడ

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు గ్లోబల్ సౌత్ దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లావోస్‌లోని 19వ ఈస్ట్ ఆసియా సమ్మిట్‌లో శుక్రవారం ప్రసంగిస్తూ.. తాను బుద్ధుడి బోధనలను అనుసరించే దేశం నుంచి వచ్చానని పేర్కొన్నారు. ఇది యుద్ధాల యుగం కాదని.. యుద్ధంతో సమస్యలకు పరిష్కారాలు లభించవు అని అన్నారు.

**ప్రపంచ శాంతికి ఉగ్రవాదంతో ముప్పు..**

ప్రపంచ శాంతిభద్రతకు ఉగ్రవాదం సైతం తీవ్రమైన సవాలుగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. దీన్ని ఎదుర్కొనేందుకు మానవత్వంపై విశ్వాసమున్న శక్తులన్నీ కలసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా సైబర్, సముద్ర, అంతరిక్ష రంగాల్లో

మిగతా 2లో

## రేవంత్ రెడ్డి మూసీ ప్రాంతంలో పర్యటించి కూల్చివేతలకు ఒప్పించాలి: కిషన్ రెడ్డి డిమాండ్

- కూల్చివేతలు అంత ఈజీ కాదన్న కిషన్ రెడ్డి
- మూసీ రిటర్నింగ్ వాల్‌ను నిర్మించి కూడా సుందరీకరణ చేయవచ్చని వెల్లడి
- రేస్ కోర్స్ అమ్మి మరీ సుందరీకరణ పనులు అవసరం లేదన్న కేంద్రమంత్రి



**హైదరాబాద్ :** కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో పేదల ఇళ్ల కూల్చివేత సరికాదన్నారు. ఇక్కడి పేదలకు బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇక్కడ నివసించే ప్రజలు ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టుకొని ఇళ్లను కొనుక్కున్నారని తెలిపారు. అలాంటి వాటిని కూల్చడమేమిటన్నారు. మూసీ రిటర్నింగ్ వాల్‌ను నిర్మించి కూడా సుందరీకరణ చేయవచ్చున్నారు. అన్ని డ్రైనేజీలు మూసీలోనే కలుస్తాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే మురుగునీరు కలుస్తోందన్నారు. తక్కువ ఖర్చుతోనే కేంద్ర ప్రభుత్వం గంగానదిని శుభ్రం చేస్తోందని కిషన్ రెడ్డి వెల్లడించారు. మూసీ సుందరీకరణకు రూ. 1.50 లక్షల కోట్లు అవసరం లేదన్నారు. రేస్ కోర్స్ స్థలాన్ని అమ్మి మరీ సుందరీకరణ పనులు చేయాల్సిన

మిగతా 2లో

# ఏపీకి 100 కోట్లు... తెలంగాణకు గుండు సున్నా

- గోదావరి పుష్కరాలపై ఎందుకీ వివక్ష
- కేంద్రంపై మాజీ మంత్రి హరీశ్ ఆగ్రహం
- ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఏం సాధించలేదు
- మరోసారి మొండిచెయ్యి చూపారని విమర్శలు
- హక్కుగా రావాల్సిన వాటిపైనా వివక్షలేనా?



**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మరోసారి మొండి చేయి చూపిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఫైర్ అయ్యారు. గోదావరి పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు ₹100 కోట్లు ఇచ్చి, తెలంగాణకు మాత్రం గుండుసున్నా మిగిల్చిందని.. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా, రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా సాధించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన

మిగతా 2లో

## మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారనే ప్రచారంపై స్పందించిన పీసీసీ చీఫ్

- సురేఖను తప్పిస్తారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్న పీసీసీ చీఫ్
- నాగార్జున, అక్కినేని కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను ఆమె వెనక్కి తీసుకున్నారని వెల్లడి
- కొండా సురేఖ అలా మాట్లాడి ఉండాల్సింది కాదన్న మహేశ్ కుమార్ గౌడ్
- ఫిరోజ్‌ఖాన్‌పై మజ్లిస్ దాడి అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్న పీసీసీ చీఫ్



**హైదరాబాద్ :**నాగచైతన్య, సమంత, నాగార్జునపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తారనే ప్రచారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ నుంచి సురేఖను తప్పిస్తారని ప్రచారం సాగుతోందని, కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అక్కినేని నాగార్జున, ఆయన కుటుంబంపై

మిగతా 2లో

## కియా షోరూమ్ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

2లో



## హర్యానా ముఖ్యమంత్రిగా నయాబ్ సింగ్ సైనీ



2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల పక్షం తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
శనివారం12 అక్టోబర్ 2024

# పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యం

షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10,006 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్క వసతి కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు.

ందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో ఒక్కో నియోజకవర్గంలో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన పాఠశాల భవనాలను నిర్మాణం చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని సీఎం ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ₹300 కోట్లతో అనేక కంపెనీలతో స్కిల్ డవలప్ మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కలిపించిందన్నారు. మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తుందని.. ప్రైవేటుకు దీటుగా పేద విద్యలకు కార్పొరేట్ విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మోడల్‌ను ఇప్పటికే ఖరారు చేశామని సీఎం రేవంత్ అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలం, బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ సిబ్బందికి నివాస సముదాయాలు ఏర్పాటు చేసేలా నమూనా రూపొందించామన్నారు. తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, యాంప్ థియేటర్ వంటి అధునాత సౌకర్యాలు కల్పిస్తామన్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రికెట్ గ్రౌండ్, ఫుట్‌బాల్ కోర్టు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులతోపాటు ఔట్‌డోర్ జిమ్, ఓపెన్ ఎయిర్ థియేటర్ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలిపారు.

మధిర నియోజకవర్గం బోనకల్ లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ ప్రయోజనకరంగా ఉండే విధంగా ఒకే చోట అన్ని రకాల విద్యను అందించడమే ఈ గురుకులాల లక్ష్యం అన్నారు. పేదలకు ఈ స్కూల్స్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కి శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పథకంతో ₹657 కోట్లతో ప్రభుత్వం వచ్చిన మూడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పించిందని చెప్పారు.నల్లగొండలో ఇంటిగ్రేటెడ్ స్కూ భవనానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రతి విద్యార్థికి విద్య అందిస్తామని చెప్పారు. ప్రైవేటు స్కూళ్లు మూతపడేలా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ హుస్నాబాద్ రావడంతో నియోజకవర్గం విద్యా రంగంలో మరింత ముందుకు పోతుందని, తన నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా మారాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో తంగలపల్లి గ్రామంలో రెసిడెన్షియల్ పాఠశాల కాంప్లెక్స్‌కు భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థి నాయకుడిగా మీ అందరి ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యానన్నారు.. నాలుగు గురుకులాలు ఒకే కాంప్లెక్స్‌గా విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు..నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకునేలా భవనాల నిర్మాణం జరుగుతుందని చెప్పారు.రంగారెడ్డి జిల్లా కొందుర్గులో శుక్రవారం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ భవనాల పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారురాష్ట్రంలో విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని ప్రకటించారు.అంతర్జాతీయ ప్రమాణాలతో, నైపుణ్య శిక్షణతో విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా కల్పించే లక్ష్యంతో వినూత్నమైన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తొలిదశలో 28 ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో స్కూల్‌కోసం 150 ఎకరాలు కేటాయించి, రూ.25 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. తరువాతి దశల్లో రాష్ట్రమంతటా వీటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు.కేసీఆర్ ప్రభుత్వం ఐదువేల పాఠశాలలను మూసివేసింది.దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న తెలంగాణాలో గత పాలకులు పదేళ్ళపాటు కనీసం పేదలకు మెరుగైన విద్యను కూడా అందించలేకపోయారని ధ్వజమెత్తారు. అందినకాడికి దోచుకుతిన్న భారాస అధినేత కేసీఆర్‌ది అప్పుల చరిత్ర అని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా పాఠశాలలను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూసేయించారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ సర్కార్ అణగారిన వర్గాలకు విద్యకు దూరం చేసింది. అందుకే ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్యను అందించాలని అనుకున్నాం అని తెలిపారు.ఆది నుంచీ పేద వర్గాల సంక్షేమమే అజెండాగా పనిచేస్తున్న కాంగ్రెస్.. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దేశానికే ఆదర్శంగా నిలిచేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీర్చిదిద్దుతామని తెలిపారు.పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో స్కూల్ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి స్కూల్‌లో ప్రత్యేకంగా స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. మొత్తం రూ.5వేల కోట్లతో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# టాటా ట్రస్టుల ఛైర్మన్‌గా నోయెల్ టాటా..



ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా మరణించిన తర్వాత నోయెల్ టాటా టాటా ట్రస్ట్‌ల ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. నోయెల్ టాటా టాటా స్టీల్ అండ్ వాచ్ కంపెనీ టైటాన్ వైస్ ఛైర్మన్‌గా పనిచేస్తున్నాడు. రతన్ టాటా సవతి తల్లి కుమారుడే ఈ నోయెల్ టాటా.. అతను 2000 సంవత్సరంలోనే టాటా గ్రూప్‌లో చేరారు. టాటా ట్రస్ట్‌లో ప్రస్తుతం వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్, మెహ్లీ మిస్త్రీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. రతన్ టాటా తమ్ముడు జిమ్మీ కుటుంబ వ్యాపారంలో పాలుపంచుకోలేదు. దక్షిణ ముంబైలోని కొలాబాలో ఓ చిన్న అపార్ట్మెంట్లో నివసిస్తున్నాడు. 1937లో సాంప్రదాయ పార్సీ కుటుంబంలో జన్మించిన రతన్ టాటా తన 10వ ఏటా అతని తల్లిదండ్రులు నావల్-సూని టాటా విడాకులు తీసుకున్న తర్వాత అతని అమ్మమ్మ వద్ద పెరిగారు.రతన్ టాటా సవతి తల్లి సోదరుడు నోయెల్ టాటా టాటా ట్రస్ట్ కొత్త ఛైర్మన్‌గా నియమితులయ్యారు. రతన్ టాటా సవతి సోదరుడు నోయెల్ టాటా తన కుటుంబ సంబంధాలు, అనేక గ్రూప్ కంపెనీలలో ప్రమేయం కారణంగా టాటా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేంత బలంగా ఉన్నాడు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న టాటా..

%రతన్ టాటా సవతి తల్లి సోదరుడు నోయెల్ టాటా టాటా ట్రస్ట్ కొత్త ఛైర్మన్‌గా నియమితులయ్యారు. రతన్ టాటా సవతి సోదరుడు నోయెల్ టాటా తన కుటుంబ సంబంధాలు, అనేక గ్రూప్ కంపెనీలలో ప్రమేయం కారణంగా టాటా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేంత బలంగా ఉన్నాడు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న టాటా గ్రూప్‌కి చెందిన బిలియన్ల విలువైన వ్యాపారాన్ని ఆయన ఇప్పుడు నిర్వహిస్తారు. అటువంటి పరిస్థితిలో అతను ఎవరు? అతను ఏ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడో తెలుసుకుందాం.

ెల్ టాటా ఇప్పటికే సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్‌లకు ట్రస్టీగా ఉన్నారు. ఇది విభిన్నమైన టాటా గ్రూప్ హెూల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో 66% గణనీయమైన వాటాను కలిగి ఉంది. ఇప్పుడు టాటా గ్రూప్ బాధ్యత కూడా నోయల్ భుజస్కంధాలపై పడింది. 100 దేశాల్లో విస్తరించి ఉన్న రూ.39 లక్షల కోట్ల టాటా గ్రూప్ వ్యాపార బాధ్యతలను ఆయన

నోయల్ టాటా రతన్ టాటాకు సవతి సోదరుడు. నోయెల్ టాటా రతన్ తండ్రి నావల్ టాటా, సైమన్ టాటాల కుమారుడు. రతన్ టాటా మరణానంతరం ట్రస్టును నడిపే కీలక వ్యక్తులలో ఒకరిగా పరిగణిస్తారు. రతన్ టాటా తర్వాత నోయెల్ టాటా ఇప్పుడు ట్రస్ట్ హెూల్డింగ్ కంపెనీలను నిర్వహిస్తారు.

నోయెల్ టాటా, టాటా ట్రస్ట్ ఛైర్మన్ కాకముందు, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఛైర్మన్, నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. నాలుగు దశాబ్దాలుగా టాటా గ్రూప్‌లో భాగంగా కూడా ఉన్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, టాటా స్టీల్ అండ్ టైటాన్ కంపెనీ లిమిటెడ్ వైస్ ఛైర్మన్‌తో సహా టాటా గ్రూప్‌లోని అనేక హెూల్డింగ్ కంపెనీలలో నోయెల్ బోర్డు పదవులను కలిగి ఉన్నారు.

టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, నోయెల్ టాటా 2010, 2021 మధ్య కంపెనీ ఆదాయాన్ని రూ.4 వేల కోట్ల నుండి రూ.25 వేల కోట్లకు పెంచడానికి కృషి చేశారు. ఇది మాత్రమే కాదు, అతను తన నాయకత్వంలో ట్రెంట్ లిమిటెడ్ కంపెనీ సింగిల్ రిటైల్‌ను 700 కంటే ఎక్కువ స్టోర్‌లుగా మార్చాడు.

సైరస్ మిస్త్రీ స్థానంలో టాటా సన్స్ ఛైర్మన్ పదవికి నోయెల్ ఎంపికయ్యారు. కానీ తరువాత సైరస్ మిస్త్రీని టాటా సన్స్ ఛైర్మన్‌గా చేశారు. సైరస్ మిస్త్రీ రాజీనామా తర్వాత, ఎన్ చంద్రశేఖరన్ టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

# దసరా దొంగలు వస్తున్నారు.. ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పోలీసులు..!

పండగ అందులో దసరా వచ్చిదంటే చాలు ఎన్ని పనులున్నా పక్కనబెట్టి సొంతూరు వెళ్లాల్సిందే. దీంతో మూడు నుంచి వారం రోజుల పాటు ఇంటికి తాళమే..! అయితే.. ఇప్పుడు ఈ తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్‌గా చేసే ముఠాలు సిటీలోకి ఎంటర్ అయ్యాయి. ప్రతీ రోజూ ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో రెక్కీలు నిర్వహించి తాళాలు వేసి ఉన్న ఇండ్లను గుర్తించటం, రాత్రిళ్లు ఆ ఇండ్లను లూటీ చేయటం ఈ ముఠాల పని.

ప్రతి సంవత్సరం పండగ సెలవుల్లో అంతరాష్ట్ర ముఠాలు చోరీలు పోలీసులకు సవాల్ గా మారాయి. ట్రైన్ లో వచ్చి ఒక్క రోజులోనే చోరీకి పాల్పడి తిరిగి అదే ట్రైన్ ద్వారా వెళ్లిపోతున్న ఘటనలు గతంలో చాలానే జరిగాయి. దీంతో ఈసారి పోలీసులు అంతరాష్ట్ర ముఠాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఫెషియల్ రికగ్నైజేషన్ టెక్నాలజీ ద్వారా అంతరాష్ట్ర ముఠాల కదలికలపై ఫోకస్ చేశారు. దసరా పండగ సెలవుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.ఉదయం వేళ రద్దీని, పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, తదితర వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలని కోరుతున్నారు.రాత్రివేళ అనుమానంగా కాలనీలో సంచరించేవారి గురించి పోలీసులకు సమాచారం అందించాలన్నారు.




శివారు కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలని కోరుతున్నారు.విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దని చెప్తున్నారు. ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిదని సూచిస్తున్నారు.వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు పోలీసులు.

# రేవంత్ రెడ్డి మూసీ ప్రాంతంలో పర్యటించి కూల్చివేతలకు ఒప్పించాలి: కిషన్ రెడ్డి డిమాండ్

అవసరం లేదన్నారు.ఎలాంటి ప్లాన్ లేకుండా హైడ్రా పేరుతో కూల్చివేతలు సరికాదన్నారు. ముఖ్యమంత్రి దూకుడుగా వ్యవహరిస్తామంటే కుదరదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలను బెదిరింపులకు, భయాందోళనకు గురి చేసిందన్నారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ అన్నారు. హైడ్రా బాధితులు ఆందోళన చెందవద్దన్నారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.

**బస్ డిపో, మెట్రోను కూల్చాలని డిమాండ్**

గతంలోనూ ప్రభుత్వాలు నిర్మాణాలను కూల్చివేశాయని, కానీ ఇప్పుడు పేరు మాత్రమే హైడ్రా అని మార్చారని కిషన్ రెడ్డి విమర్శించారు. చెరువులను, నాలాలను కాపాడేందుకే అని చెప్పే హైడ్రా మొదట మూసీ నదిలో ఉన్న బస్సు డిపోను, మెట్రో పిల్లర్స్‌ను, మెట్రో స్టేషన్‌ను కూల్చాలని డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా పేదల ఇళ్లు ఎలా కూలుస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా తనను సంప్రదించడం లేదని స్పష్టం చేశారు.

**ఎన్నికల ఫలితాలపై స్పందించిన కిషన్ రెడ్డి**

జమ్ము కశ్మీర్ ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి స్పందించారు. ఆ రాష్ట్రంలోని 98 శాతం హిందువుల ఓట్లు తమకే వచ్చాయన్నారు. కశ్మీరీ పండిట్ల ఓట్లు బీజేపీకే పడ్డాయన్నారు. ఆర్టికల్ 370 రద్దు ఓ చరిత్ర, దానిని తిరిగి తీసుకువచ్చే అవకాశమే లేదన్నారు. ఝూరండ్ ఎన్నికల్లోనూ తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో పాక్ ఆటలు సాగవన్నారు.

# మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారనే ప్రచారంపై స్పందించిన పీసీసీ చీఫ్

చేసిన వ్యాఖ్యలను సురేఖ వెనక్కి తీసుకున్నారని గుర్తు చేశారు. కాబట్టి ఆ వివాదం ఆ రోజే ముగిసిందని అన్నారు.గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ అంశంపై అధిష్ఠానం కూడా వివరణ కోరలేదన్నారు. నాగార్జున కుటుంబంపై మంత్రి ఉద్దేశపూర్వకంగా మాట్లాడలేదన్నారు. కేటీఆర్ కారణంగానే సురేఖ అలాంటి మాటలు మాట్లాడవలసి వచ్చిందన్నారు. అయినప్పటికీ ఆమె అలా మాట్లాడి ఉండాల్సింది కాదన్నారు. ఈ అంశంలో నాగార్జున కూడా కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. ఈ కేసు విచారణ అనంతరం కోర్టు ఏం చెబుతుందో చూద్దామని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పార్టీ నేత ఫిరోజ్ ఖాన్‌పై మజ్లిస్ దాడి ఘటనపై కూడా మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మజ్లిస్‌తో స్నేహం వేరు, శాంతిభద్రతలు వేరు అన్నారు. ఈ దాడి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. దాడుల విషయంలో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఇతర పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కొంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతాయన్నారు.దీపావళి లోపు రెండో విడత కార్పొరేషన్ పదవులు కేటాయిస్తామన్నారు. భవిష్యత్ తరాల కోసమే హైడ్రాను ఏర్పాటు చేశామని చెప్పారు. మూసీ అభివృద్ధికి రూ.1.50 లక్షల కోట్లు కేటాయించినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. అలా అని తాము ఎక్కడా ప్రకటన చేయలేదన్నారు.

# కియా షోరూమ్ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

రాష్ట్రం నుంచి తరలి వెళ్లిన పెట్టుబడులను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్న మంత్రి ఏపీకి సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అంటూ ప్రశంసలుజగన్ జిల్లాల పర్యటనకు వెళితే చట్ట ప్రకారం అనుమతి ఇస్తామని వెల్లడిశాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికుంగళగిరి పరిధిలోని కొలనుకొండలో కియా కార్ల షోరూమ్‌ను మంత్రి నారా లోకేశ్ ఇవాళ (శుక్రవారం) ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలకమైన వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో పక్క రాష్ట్రాలతో ఏపీ పోటీ పడాలని అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టబోమని, పక్క రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామన్న వారందరినీ తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన చెప్పారు. టీసీఎస్, లులూ, రిలయన్స్ వంటి కంపెనీలు ప్రస్తుతం ఏపీ వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు. దానికి కారణం మన బ్రాండ్ అంబాసిడర్, ఆయన పేరే నారా చంద్రబాబు నాయుడు అని లోకేశ్ పేర్కొన్నారు. ఎక్కడి వెళ్లినా చంద్రబాబు నాయుడి రాష్ట్రం అంటున్నారని, ఆయనపై ఉన్న విశ్వసనీయత, నమ్మకం వల్లే రాష్ట్రంలోకి తిరిగి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడికి వెళ్లినా అక్కడ కనిపించే కియా కార్లు 'మేడిన్ ఆంధ్రప్రదేశ్' కావడం గర్వించదగ్గ విషయమని లోకేశ్ వివరించారు.రాజధాని ప్రాంతంలో ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు పెద్ద ఎత్తున ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. సేవల రంగానికి చెందిన కంపెనీలను ఉత్తరాంధ్రకు తీసుకొస్తామని ఆయన అన్నారు. రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమల నెలకొల్పుతామని అన్నారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్ సంస్థలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.మాజీ సీఎం జగన్ జిల్లాల పర్యటనకు వెళితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్మిషన్ ఇస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అయితే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక రెడ్‌బుక్‌లో పేరు ఉందంటూ వైసీపీ నాయకులు వణికిపోతున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాదయాత్ర సమయంలో చెప్పినట్టుగానే భూకబ్జాలకు పాల్పడిన వారిపై, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పకుండా తీసుకుంటామని అన్నారు. అలాంటి వారిని విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్నారని, ఫేక్ ప్రచారం చేసేవాళ్లపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి వార్నింగ్ ఇచ్చారు. ఫేక్ ప్రచారం చేసేవారిపై చర్యల విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరంలేదని అన్నారు.

# ఏపీకి 100 కోట్లు... తెలంగాణకు గుండు సున్నా

నిధుల కోసం పోరాటం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయిని అన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ ఉండి ఉంటే, ఇలాంటి అన్యాయం జరిగేది కాదని తెలిపారు.


**కేంద్ర బడ్జెట్‌లోనూ ఇదే తీరు..**

కేంద్ర బడ్జెట్లోనూ తెలంగాణకు సున్నా కేటాయింపులు చేసి, ఏపీకి అడిషనల్ గ్రాంట్ కింద 15,000 కోట్లు ఇచ్చారని హరీశ్‌రావు అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఇచ్చారని మా బాధ కాదు, తెలంగాణకు అన్యాయం జరుగుతోందనేదే మా ఆవేదన అని హరీష్ స్పష్టం చేశారు. నిధుల కేటాయింపులో తెలంగాణకు మొదటి నుండి కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యే చూపుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై ఇంత వివక్ష ఎందుకు? అని ప్రశ్నించారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో సమానంగా చూడాలని, హక్కుగా రావాల్సిన నిధులను కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# యుద్ధాలతో తీవ్ర నష్టాలు - నరేంద్ర మోడీ

పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, అంతర్జాతీయ చట్టాలను అందరూ గౌరవించాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు, దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలని మోదీ అభిలంషించారు. యురేషియా, పశ్చిమాసియాల్లో శాంతి స్థిరత్వం పునరుద్ధరించాలని పేర్కొన్నారు.ఐక్య రాజ్యసమితి చట్టాలకు లోబడి సముద్ర కార్యకలాపాలు జరగాలని ఈ సదస్సులో మోదీ స్పష్టం చేశారు. ఈ సదస్సులో ముందుగా ఇటీవల వియత్నాంలో యాగి తుపాను కారణంగా మరణించినవారికి సంతాపం ప్రకటించారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం !



హైదరాబాద్ నగరంలో నేడు (శుక్రవారం) సాయంత్రం పలు చోట్ల భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఫిల్మ్ నగర్, సోమాజిగూడ, కొండాపూర్, బేగంపేట్, సికింద్రాబాద్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట, మాదాపూర్, హైటెక్ సిటీతో పాటు పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షం కారణంగా ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది%8%. రోడ్లపై ఉన్న వాహనదారులు తడిసి ముద్దయిపోయారు. కాగా, రాగల మూడురోజులు సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

# కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్య







## - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 11 :**కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న గంధం వారి గూడెం వద్ద 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పైలన్ ఆవిష్కరించి ,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఇంగ్లీష్ ,తెలుగు మీడియంలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. ఈ పాఠశాలల్లో చదువుతోపాటు ,అన్ని వసతులు ఉంటా యని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు. 5000 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని 28 నియోజకవర్గాలలో మొదటి విడతన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నా మని వెల్లడించారు. నల్గొండలో చేపట్టిన ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని 8 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు..పేదవానికి చదువు చెప్పిస్తేనే కుటుంబంతో పాటు,రాష్ట్రం,దేశం బాగుపడుతుం దని,అందువల్ల పేదలందరూ తమ పిల్లలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.25 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని,రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 70 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని,త్వరలోనే మరికొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. రైతుల సంక్షేమంలో భాగంగా ఏకకాలంలో 2 లక్షల రూపాయలను రుణమాఫీ చేయడం జరిగిందని,రెండు లక్షల కన్నా మించి రుణాలు ఉన్నవారి రుణాలు కూడా త్వరలోనే మాఫీ చేయనున్నామని మంత్రి వెల్లడించా రు.తెలంగాణలో పేదవారికి,రైతులకు,అన్ని వర్గాల ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడమే తన ధ్యేయమని అన్నారు. జిల్లాలో ఎస్ ఎల్ బి సి సొరంగం ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించేందుకుగాను, ఎస్ఎల్బీసీ టన్నల్ మిషన్ విడిభాగాలను అమెరికా నుంచి తెప్పించి ఏర్పాటు చేస్తున్నామని,ఎస్ ఎల్ బిసి ద్వారా శ్రీశైలంలో డెడ్ స్టోరేజీ లో నీరున్నప్పటికీ సైతం నల్గొండ జిల్లాకు సాగునీరు అందుతుందని తెలిపారు.గత సంవత్సరం కరువు కారణంగా జిల్లాలో పంటలు పండలేదని, ఎస్ఎల్బీసీ పూర్తయితే రెండు సంవత్సరాలలో 4 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామని మంత్రి వెల్లడించారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల ద్వారా నీరు వదిలినప్పటికీ కాలువలలో చెట్లు,ముళ్ళపదలు,పూడిక కారణంగా చివరి వరకు సాగునీరు అందదన్న ఉద్దేశంతో తన సొంత నిధులు వెచ్చించి కాలువల్లో మరమ్మతులు చేపట్టడం జరిగిందని తెలిపారు.కృష్ణా నీటితో జిల్లాలోనిప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల కాళ్ళు కడిగినప్పుడే తన కల నెరవేరుతుందని అన్నారు.బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సాగునీరు ఇచ్చేందుకు ఇటీవలే 25 వేల కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన మెడికల్ కళాశాల పూర్తి చేసేందుకు 45 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని,పనులు పూర్తయ్యాయని,నవంబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారం భించనున్నట్లు మంత్రి తెలిపారు.ఈ ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా అన్ని రకాల ఆపరేషన్లు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇండ్లు లేని పేదవారికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని,రానున్న నాలుగున్నర సంవత్సరాలు అందరికీ అందుబాటులో ఉండడమే కాకుండా,అన్ని ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అందిస్తామని తెలిపారు.30 వేల కోట్ల రూపాయల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడు తున్నామని,ప్రజలే తన ప్రాణమని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియ ల్ పాఠశాలలు పేద విద్యార్థులకు ఒక గొప్ప వరం అని అన్నారు.మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువు కోవచ్చు అని,2014 ముందు నల్గొండ లో ఎలాంటి అభివృద్ధిని చూడలేదని,రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 12 కోట్ల రూపాయల వ్యయంతో జూనియర్ కళాశాలను కట్టించడమే కాకుండా,3 కోట్ల రూపాయలతో బొట్టు గూడా ఉన్నత పాఠశాల నిర్మాణానికి నిధులు ఇచ్చిన సంగతిని ఆయన గుర్తు చేశారు.ఆదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పిల్లలు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను,ప్రామాణిక విద్యను పొందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 20నుండి 25 ఎకరాల స్థలాన్ని కేటాయించి ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని, నల్గొండ జిల్లాలో నల్గొండ,మునుగోడు నియోజకవర్గాలలో మొదటి విడతన ఈ పాఠశాలల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని వెల్లడించారు.పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టి చదివే స్తోమత ఉండదని అన్నారు. రోడ్లు,భవనాల శాఖ సూపరింటిం డెంట్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి,డి ఈ గణేష్, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు హాజరయ్యారు.

## గుండెబోయినా రామ్మూర్తి యాదవ్ కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 11 :**నిడమానూరు మండలం, వేంపాడ్ స్టేజి నందు దివంగత మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, కూరాకుల వెంకటేశ్వర్లు, జాటావత్ రవి నాయక్, పిడిగం నాగయ్య,బిఆర్ఎస్ నాయకుడు బొల్లం రవి మండల ప్రధాన కార్యదర్శి వెంకటా చారి,మెరుగు రామలింగయ్య,పిల్లి రమేష్,జంగిలి శ్రీను, బైరం కృష్ణా,నడ్డి బాలరాజు,సురభి రాంబాబు, రెడ్డిపల్లి జానకి రాములు,ఆదిమల్ల భాస్కర్,మధు, నాగరాజు, శివ, శివ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు వెండి ఆభరణాలు సమర్పించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 11 :** జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు, అలివేలు మంగ అమ్మవార్లకు శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి రెండు లక్షల ఐదు రూపాయల విలువగల వెండి కిరీటాలను సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, అమ్మవార్ల ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరు ఆయురారోగ్యాల తో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవార్లకు కానుకలను చెల్లించుకోవాలనే మొక్కును నవరాత్రుల సందర్భంగా చెల్లించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్ దేవస్థానం ఈవో కృష్ణమాచార్యులు. డివిజన్ అధ్యక్షులు. రుద్ర అశోక్. మల్లేష్ గౌడ్. పాపయ్య గౌడ్. విట్టల్ ముదిరాజ్. నరసింహారెడ్డి. తోక యాదగిరి. సాయిలు యాదవ్. సత్య రాజు. గూడా సంతోష్. కమిటీ సభ్యులు. ప్రవీణ్ గుప్తా. వెంకటేష్. మహేష్. సమ్మయ్య యాదవ్. నగేష్.. ఇంద్ర గౌడ్. శాంతి. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 11 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ మరియు 128 డివిజన్ ఐపీడీఎల్ పరిధిలోని ఎల్. ఎస్ ఫంక్షన్ హాల్, గిరి నగర్ వాసుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బుయ్యని. శివ కుమార్, ప్రకాష్, శ్యామ్ బాబు, వెంకటేష్, భాస్కర్, గిరి, శ్రీనివాస్ ముదిరాజ్, మురళి, నాగరాజ్, రమేష్, మదన్ గౌడ్, మల్లేష్ మరియు తదితరాలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి దంపతులు



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 11 :**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరిపి తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తి శ్రద్ధల నడుమ ఆరాదిస్తున్నారని, సనాతన ధర్మంలోని పండగల ప్రాశస్త్యాన్ని భావి తరాలకు తెలియచెప్పేలా వేడుకలను జరుపుకోవాలని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. పట్టణంలోని శాంతి నగర్, కోలిపురాలో ప్రతిష్టించిన దుర్గాదేవి మండపం వద్ద శుక్రవారం ఆయన సతీమణి రమాదేవి తో కలిసి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులకు నిర్వాహకులు మహాన్నదనం ఏర్పాటు చేశారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. వేద పండితుల సమక్షంలో పూజలు చేసి అమ్మవారిని కొలిచారు. అనంతరం మహాన్నదనం లో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జోగురామన్న మాట్లాడుతూ.. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పండగల విశిష్టతను భావి తరాలకు తెలియచేపుతూ పండగలను ఘనంగా జరుపుకోవాల న్నారు.ఇజ్జగిరి నారాయణ,రాజన్న,బట్టు సతీష్, నవతె శ్రీనివాస్, నర్సాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న డిఎస్పి రఘు చందర్



**జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 11 :** జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో మహిషాసుర మర్థిని అలంకరణలో దుర్గదేవి తొమ్మిదవ రోజు శుక్రవారం అమ్మవారు దర్శనం ఇచ్చిన సందర్భంగా సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కలశాలకు మాతలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ వేణుగోపాల్ రూరల్ సీఐ కృష్ణారెడ్డి, మరియూ జయ దుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్షపరులు భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ముందు ఇక్కడి కార్మికులకు తర్వాతే ఇతరులకు కేటాయించండి

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 11 :**జగత్గిరిగుట్ట అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జగత్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత 40సంవత్సరాలుగా చివరి బస్టాప్ వద్ద అడ్డా ఏర్పాటు చేసుకొని పని చేస్తుంటే జనాభా పెరగడం,వాహనాల రద్దీ పెరగడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు,ఆక్సిడెంట్ జరిగి మరణాలు కూడా సంభావించి మృతి చెందిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని 2 సంవత్సరాలు క్రితం హెచ్ఎంటి ఖాళీ స్థలంలో అడ్డగా ఏర్పర్చుకొని పని చేస్తున్నారని ఈ విషయాన్ని లేబర్ ఆఫీస్ లో,అదే విధంగా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వగా 2 నెలల క్రితం గాజులరామారం ఆర్ ఐ గారు వచ్చి సర్వే జరిపి పరిశీలించడం కూడా జరిగిందన్నారు. కానీ నేడు ఆకస్మతుగా ఈ స్థలాన్ని అమల బ్లూ క్రాస్ సొసైటీకి కేటాయించమని,అడ్డా నాయకులను కానీ, ఎవ్వరికి చెప్పకుండా ఇక్కడ ఉన్న జాతీయ జండాను,కార్మిక జండాను తొలగించి స్థలాన్ని చదును చెయ్యడం దారుణమని, భవన నిర్మాణ కార్మికులకు స్థలం కేటాయించి తరువాత ఇతరులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థలం కేటాయించ కుండా అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తే తీవ్ర ఆందోళన తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినా థ్,సిపిఐ సహాయ కార్యదర్శి దుర్గయ్య,ప్రజా నాట్యమం డలి అధ్యక్షుడు బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రవి, రాము, నాయకులు సామెల్,యాదగిరి,సోమయ్య,వెంకన్న,చంద్రయ్య,సైదులు,కరుణాకర్,అంజి,మధు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 11 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణేష్ నగర్, చింతల్, రంగారెడ్డి నగర్, కుత్బుల్లాపూర్ విలేజ్,రాజీవ్ గాంధీ నగర్,చిత్తారమ్మా టెంపుల్ తదితర ప్రాంతాల్లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ను సత్కరించారు అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, దుర్గారావు చిత్తారమ్మ టెంపుల్ చైర్మన్ అంతయ్య గౌడ్ యాదగిరి బాబు కూన జై కుమార్ గౌడ్ నరసింహారెడ్డి లింగం యాదవ్ వెంకటేష్ యాదవ్, మోతేశ్రీనివాస్, సాయికు మార్, బాలప్ప కూన రవీందర్ గౌడ్ కూన జగన్ గౌడ్ మణికంఠ, రఘు యాదవ్, భాస్కర్ రావు దుర్గాప్రసాద్, రాధాకృష్ణారెడ్డి జిమ్ వేణు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో విద్యాభోదన

- కుల, మత భేదాలకి తావు లేకుండా అందరికి నాణ్యమైన విద్య

- అందరికి ఒకే చోట నాల్గవ తరగతి నుండి ఇంటర్ వరకు

- యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ శంఖుస్థాపనలో పాల్గొన్న

- రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



**సూర్యాపేట / హైదరాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 11 :**ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకి అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో విద్యను భోదిస్తుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలం తొండ గ్రామం లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణ పనులకు ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య మాట్లాడుతూ... కుల మత భేదాలకు తావు లేకుండా అందరికి ఒకే చోట నాల్గవ తరగతి నుండి ఇంటర్ మిడియేట్ వరకు నాణ్యమైన విద్యను అందించుటకు ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఏర్పాటు చేసిందని అన్నారు.సమాజం అభివృద్ధి కావాలంటే విద్య వైద్యం అందరికి అందాలని, విద్య తో ఏదైనా సాదించవచ్చని అది మనిషి ఆరోగ్యంగా ఉంటేనే సాధ్యమవుతుందాన్నరు. స్థానిక శాసన సభ్యులు మందుల సామెలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎ పథకం పెట్టిన వెంటపడి తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకొస్తారని అన్నారు. పునాది కాల్వ ద్వారా తాగు సాగు నీరు అందించి కరువు లేని పప్రాంతంగా తీర్చిద్దిదుతారని ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థులని చేర్పించి ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ.... తుంగతుర్తి నియోజకవర్గం లో తిరుమలగిరి మండలం తొండ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 98 లో 18.33ఎకరాలలో సుమారుగా 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాపోతున్నామని ఈ నిర్మాణం రోడ్లు %డ% భవనాల శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ పాఠశాలలో 2560 మంది విద్యార్థులు, 120 మంది ఉపాధ్యాయులు విద్యాభోదన చేస్తారని తెలిపారు.త్వరలో తుంగతుర్తి మండలం వెలుగుపల్లి లో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేసి మన యువత అమెరికా వెళ్ళటం కాదు అమెరికా కంపెనీలే తుంగతుర్తికి తీసుకవచ్చి 4000 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు.తిరుమలగిరి లో గత 30 సంవత్సరాలుగా వెంటాడుతున్న జూనియర్ కాలేజీ సమస్య ను తీర్చి కాలేజీని మంజూరు చేయనైనదని , మోత్కుర్ జూనియర్ కాలేజీ కి హాస్టల్ వసతి కల్పించనానని త్వరలో బస్ డిపో మంజూరు చేపిస్తానని , 5 చెక్ డ్యామ్ లు నిర్మించి రైతులు రెండు పంటలు సాగు చేసేలాగా చూసానని , తిరుమలగిరి హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని, పునాది కాల్వ కి ఎల్లంపల్లి నుండి నీరు తీసుకొచ్చానని ఇలా విద్య, వైద్య, నీటి పారుదల శాఖలకి సంబందించిన ఒక్కొక్క సమస్య ని పరిష్కరిస్తూ నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటూ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని అన్నారు.నా జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనిది నియోజకవర్గ ప్రజలేనని ఒక్క సామాన్యుడిని అసెంబ్లీ కి పంపారని తెలిపారు.త్వరలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లులు నిర్మించా పోతున్నామని,రోడ్లు లేని మారుమూల తండలకు రోడ్లు వేపించినానని అలాగే ఎస్ ఆర్ ఎస్ పి కాలువకి 27 కిలోమీటర్లు లైనింగ్ కొరకు 650 కోట్లు మంజూరు చేపించినాని తెలిపారు. నియోజకవర్గం లో 405 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయటం జరిగిందని తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయిన పేద వారికి మంచి విద్య ని అందించుట కొరకు నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలుపుతూ ఈ పాఠశాలలో అంతర్జాతీయ స్థాయి లో విద్య భోదన చేయటంతో పాటు క్రికెట్, పుట్ బాలు, బాస్కెట్ బాలు,టెన్నిస్ కోర్టులు ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తు ఓలంపిక్ లో గోల్డ్ మెడల్ తెచ్చేలాగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ప్రతి తరగతి గదిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, 5 వేల పుస్తకాలతో లైబ్రరీ, 60 కంప్యూటర్లతో ల్యాబ్ ఉంటుందని అన్నారు. భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ముందుగా 28 నియోజక వర్గాలలో విడుదల చేస్తే అందులో మన తుంగతుర్తి నియోజవర్గం తొండ గ్రామానికి కేటాయించినందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలుపుతూ పోరాడి తుంగతుర్తి నియోజవర్గాన్నికి పాఠశాలని తీసుకొచ్చిన ఎమ్మెల్యే మందుల సామెల్ కు అభినందనలు తెలిపారు. నియోజవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరసలో ఉంచి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకి తెలియపర్చ టానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సుధీర్ రెడ్డి, అదనపు కలెక్టర్ బి ఎస్ లత,ఆర్ డి ఓ వేణు మాధవ్, తహసీల్దార్ హరిప్రసాద్ , ఆర్బి ఈ ఈ సీతరామయ్య, డిఈ పద్మావతి, ఎఈ యుగేందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 11 :**దసరా పండుగ ను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భద్రత పరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దసరా పండుగను, దుర్గ నిమజ్జన ను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జమ్మి చెట్టు పూజా, నరకాసుర వధ జరేగే జంబిగద్దె ప్రాంతాన్ని పరిశిలించి భద్రత పరంగా చేయవల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకి సూచనలు చేశారు.ఎస్పీ వెంట డీఎస్పీ రఘు చందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ రూరల్ సిఐ కృష్ణ రెడ్డి, ఎస్ఐ సదాకార్ ఉన్నారు.

# మెట్ పల్లి డివిజన్ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు- సిఐ నిరంజన్ రెడ్డి




**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 11 :**మెట్ పల్లి పట్టణ మరియు మండల గ్రామ ప్రజలకు, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సిఐ నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దృష్ట శక్తులపై విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ విజయ దశమి పండగను స్పూర్తిగా తీసుకొని ప్రజలందరూ ఐక్యత కోసం కృషి చేయాలని ఈ సంవత్సరకాలంలో వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు.

# తపస్సు చేయడం వల్ల కలిగే ఫలితమేంటి?



పూర్వకాలంలో ఋషులు ఎక్కువకాలం ధ్యానంలోనే గడిపేవారు. అంటే తపస్సు చేస్తుండేవారు. ప్రపంచంతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రశాంత వాతావరణంలో కూర్చొని, దేవుడి నామాన్ని స్మరిస్తూ నిరంతర ధ్యానంలోనే వుండేవారు. ఇంతకీ ఈ తపస్సు వల్ల కలిగే లాభం ఏంటి? అని ప్రతిఒక్కరికి సందేహం రాక తప్పదు. ఏదో ఓ మంత్రాన్ని ఉపాసిస్తూ, నిరంతర ధ్యానంలో వుండడమే తపస్సు అనుకోవడం చాలా పొరపాటు. తపస్సు అంటే 'తపన'. ఒక కార్యసాధన కోసం అనుక్షణం తపించడమే 'తపస్సు. అలా తపించడం వల్ల కచ్చితంగా ప్రయోజనం వుంటుంది. ఎందుకంటే.. మనస్సంకల్పానికి ఉన్న శక్తి, బలము ఈ సృష్టిలో ేనికి లేదు. ఇందుకు ఉదాహరణగా.. ఓ ఆయుధాన్ని చాలాకాలం వాడకుండా ఓ మూల పడేస్తే, అది తుప్పుపట్టి పనికిరాకుండా పోతుంది. కానీ దాన్ని నిరంతరం వాడుతూంటే పదునుదేలి.. దాని పనితనాన్ని చూపిస్తుంది. అలాగే మనస్సు కూడా. అయితే., ఇక్కడ అందరికి మరో సందేహం రావచ్చు. 'మనస్సు నిరంతరం ఏదో ఒక విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటుంది కదా! మరి తపస్సు ఎలా అవుతుంది' అని ప్రశ్న మదిలో కచ్చితంగా పుట్టుకొస్తుంది. అప్పుడు ఓ విషయాన్ని గ్రహించాల్సి వుంటుంది. ఆలోచించడం వేరు, ఆరాటపడడం వేరు. ఏదో ఒక విషయం గురించి ఆలోచించడాన్ని.., ఆరాటపడడం అనరు. చంచలమైన మనస్సును నియంత్రించి, ఒక నిర్దిష్ఠమైన లక్ష్యాన్ని దానికి నిర్దేశించి., ఆ దిశగా మనసును మళ్ళించడానికి పడే ఆరాటాన్నే.. 'తపస్సు' అంటారు. అది మంచి అయితే మంచి ఫలితాన్ని.., చెడు అయితే చెడు ఫలితాన్ని తప్పకుండా ఇస్తుంది. అందుచేతనే తపస్సు చేసే సాధకుడు మంచినే ఆశించి., విశ్వశాంతిని కాంక్షిస్తూ తపస్సు చేయాలి. అదే నిజమైన తపస్సు. ఇందుకు ప్రకృతి పరమైన ఆధారం కూడా వుంది. అదే.. సృష్టిలో అందమైన కీటకం 'సీతాకోకచిలుక'.

**తపస్సుకు ప్రకృతి పరమైన ఆధారం :**

సాధారణంగా ఒక ప్రాణి నుంచి అదే విధమైన ప్రాణి పుడుతుంది. కానీ.. సీతాకోకచిలుక పెట్టే గ్రుడ్ల నుంచి సీతాకోకచిలుకలు రాకపోగా గొంగళిపురుగులు వస్తాయి. అవి చూడడానికి చాలా అసహ్యంగా ఉంటాయి. ఆ దశలో అది రాళ్ళలో, రప్పల్లో, తిరుగుతూ... ఆకులు తింటూ కాలం గడుపుతుది. కొంత కాలం గడిచాక తన జీవితం మీద రోత కలిగి... ఆహార, విహారాలు త్యజించి, ఎవ్వరికీ కనిపించని ప్రదేశనికి వెళ్లిపోయి., తన చుట్టూ ఓ గూడు నిర్మించుకుని, తపస్సమాధి స్థితిలోకి వెళ్లిపోతుంది. అలా కొంతకాలం గడిచాక, దాని తపస్సు ఫలించాక అది తన గూడు చీల్చుకుని బయటకు వస్తుంది.

# గుడిలో ప్రదక్షిణలు ఎందుకు చేస్తారు?



గుడికి వెళ్లిన ప్రతివారూ ప్రదక్షిణలు చేస్తారు. ప్రదక్షిణలు రెండు రకాలుగా చేస్తాం – ఒకటి ఆత్మ ప్రదక్షిణ అయితే, మరొకటి గర్భగుడి లేదా విగ్రహం చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణ చేస్తాం. అయితే చాలామందికి ఇది ఒక జవాబు దొరకని అంతుచిక్కని ప్రశ్నగా మారవచ్చు. గుడిలో వున్న దేవుడికి నమస్కారం పెడుతూ మనస్సులో మనం ఏదైనా కోరిక కోరుకుంటాం. ఆయనకు నైవేద్యం కింద కొబ్బరికాయలు లేదా పువ్వులను సమర్పిస్తాం. అయితే దేవుడితో నేరుగా సంబంధం లేని మనకు ఈ ప్రదక్షిణలు చేయావలసిన ఏముందని కొంతమందికి సందేహం కలగవచ్చు. దీనికి జవాబుగా పండితులు ఈ విధంగా విశ్లేషిస్తారు. "మనకు కనిపించే సృష్టికి ఆతిథ్యమిస్తున్న భూమి తన చుట్టూ తాను ప్రదక్షిణలు చేస్తూ వుంటుంది. భూమి ఈ విధంగా ప్రదక్షిణలు చేయడం వల్ల తనకు శక్తి వస్తుందా లేక తన శక్తిని నిలబెట్టుకోవడం కోసం ప్రదక్షిణలు చేస్తోందా..? అనే విషయం పక్కన బెడితే, భూమి ప్రదక్షిణ చేయకుండా వుంటే మరుక్షణమే ఏమైనా జరగవచ్చు. సృష్టి మొత్తం నాశనం కావచ్చు. అదేవిధంగా సూర్యుని చుట్టూ భూమి ప్రదక్షిణం చేస్తోంది. ఫలితంగా జీవరాశి మనుగడకు సూర్యునినుంచి శక్తిని పొందుతోంది. ఈ విధంగా భూమి ఆత్మప్రదక్షిణలు చేస్తూ, సూర్యుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. అలాగే భక్తులు కూడా ఆత్మప్రదక్షిణలు చేయటం, విగ్రహం చుట్టూ తిరగడం పైన చెప్పిన విషయాలే సూచికగా వుంటాయి. ఇలా భ్రమణం చేయడం వల్ల దేవును నుంచి అతీతమైన జ్ఞానశక్తిని పొందడమే గాక, మనస్సుకు – శరీరానికి కూడా మేలు చేస్తుంది. దీనిని గుర్తించబట్టే కొన్ని తరాల నుండి కేవలం హిందువులు మాత్రమే ఇలా ప్రదక్షిణలు చేసే ఆచారాన్ని పాటిస్తూ వచ్చారు.

**ఎన్నిసార్లు చేయాలి?**

ప్రదక్షిణలు ఎన్నిసార్లు చేయాలనే విషయంపై ఇంతవరకు ఎవ్వరూ ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు, చేయలేదు కూడా. కొందరు మూడుసార్లు చేయాలని చెబితే, మరికొందరేమో అయిదు లేదా పదకొండు సార్లు చేయాలని సూచిస్తారు. ఇక్కడ ఒక విషయాన్ని గమనిస్తే.. ఎన్ని ప్రదక్షిణలైనా కానీ అవి బేసిసంఖ్యలో మాత్రమే వుంటాయి. అంటే 3, 5, 11, ఇలా అన్నమాట! ఇలా ఎందుకు నిర్ణయించారనేది ఇంతవరకు జవాబు దొరకని ప్రశ్న! ఏ దేవుడి గుడికెళ్లే, ఆ గుడికి సంబంధించిన స్తోత్రం పఠిస్తూ ప్రదక్షిణలు చేయాలి. మనస్సు కేంద్రీకరించి ప్రదక్షిణ చేయడం చాలా ముఖ్యం! అలాగే స్తోత్రం మొత్తం తెలియాల్సిన అవసరం కూడా లేదు.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే

## అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?



మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి.

కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది. ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..**

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు.

శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శు భ ఫలితాలను పొందుతారు.

**కలలో శివయ్య శరీరం కనిపిస్తే..**

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది

.మీ కలలో శివ లింగాన్ని పూజించడాన్ని మీరు చూసినట్లయితే, మీ జీవితంలో అన్ని రకాల అడ్డంకులన్నీ తొలగిపోతాయని, త్వరలో మీకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం. అంతేకాదుమీ కోరికలన్నీ త్వరలో నెరవేరే అవకాశం ఉంది. కలలో శివ లింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే.. మీకు శివయ్య అనుగ్రహం లభించిందని అర్థం.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శనివారం12 అక్టోబర్ 2024

# కేన్సర్‌కు దూరంగా ఉండండి



**నన్ను తాగితే పోతారు.. తాగకండి అని సిగరెట్ పెట్టెల మీద రాసి ఉన్నా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల మంది ప్రజలు సిగరెట్లను తాగుతున్నారు. దీంతో చాలా మంది ఊపిరితిత్తుల కేన్సర్, ఇతర వ్యాధులబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఊపిరితిత్తుల సమస్యలతో మరణించే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. పొగ తాగడం వల్లే ఊపిరితిత్తుల కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని అమెరికన్ లంగ్ అసోసియేషన్ కూడా వెల్లడించింది. సిగరెట్ తాగేవారికే కాకుండా సెకండ్ హ్యాండ్ స్మోకర్స్ (సిగరెట్ తాగేవారి సమీపంలో ఉండి ఆ సిగరెట్ పొగ పీల్చుకునేవారు)కు కూడా కేన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది. మరి ఊపిరితిత్తుల పనితీరు ఏమిటి, వాటికి వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే మంచిది, ఏయే అలవాట్లకు దూరంగా ఉండాలి.. తదితర అంశాలను విపులంగా తెలుసుకుందాం..**

### అత్యంత కీలకం ఇవే..

మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఊపిరితిత్తులు ఒకటి. స్పాంజిల్లా ఉండే ఈ ఊపిరితిత్తులు గాలిలోంచి ఆక్సిజన్ ను సేకరించి.. శరీరానికి అందిస్తాయి. అదే సమయంలో శరీరంలో ఉత్పత్తయ్యే కార్బన్ డయాక్సైడ్, ఇతర ఉత్పన్నాలను గాలిలోకి విడుదల చేస్తాయి. మనిషి జీవింత ఉన్నంతకాలం ఈ ప్రక్రియ నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది. రెండు నిమిషాల పాటు ఊపిరితిత్తులు పనిచేయకపోతే మరణం సంభవిస్తుంది. అంతటి కీలకమైన ఊపిరితిత్తులకు పలు రకాల ఇన్ఫెక్షన్లు, పొగతాగడం వంటి అలవాట్లు, గాలికాలుష్యం వంటివాటి కారణంగా వ్యాధులు వస్తాయి. అందువల్ల మనం చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చు.

### చాలా క్లిష్టమైన పనితీరు..

అమెరికన్ లంగ్ అసోసియేషన్ ప్రకారం, పెద్దవారు నిమిషానికి 15 నుంచి 20 సార్లు, రోజులో 20,000 సార్లు ఊపిరి తీసుకుంటారు. పెద్దవారిలో కంటే పిల్లల్లో ఊపిరి తీసుకునే వేగం ఎక్కువగా ఉంటుంది. వారు నిమిషానికి 40 సార్లు గాలి పీల్చుకుని, వదిలేస్తారు. పెద్దవారిలో సగటు శ్వాస రేటు నిమిషానికి 12 నుంచి 16 సార్లుగా ఉంటుంది. శరీరం అస్వస్థతకు గురైనా, ఇతర వ్యాధులేమైనా ఉన్నా.. ఈ శ్వాస తీసుకునే వేగంలో మార్పులు ఏర్పడుతుంటాయి. వాస్తవానికి శ్వాసక్రియ చెప్పుకోవడానికి చాలా సులువుగానే అనిపిస్తున్నప్పటికీ అది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ.

కుడి ఊపిరితిత్తి మూడు భాగాలుగా, ఎడమ ఊపిరితిత్తి రెండు భాగాలుగా విభజించబడి ఉంటాయి. వాటిని తమ్మెలుగా అంటారు. మనం గాలి పీల్చుకున్నప్పుడు అవి ఉబ్బి.. గాలి వదిలినప్పుడు తిరిగి యథాస్థితికి వస్తాయి. శ్వాస తీసుకున్నప్పుడు ముక్కు నుంచి శ్వాస నాళం ద్వారా గాలి ఊపిరితిత్తుల్లోకి వెళుతుంది. ఊపిరితిత్తుల్లో శ్వాస నాళికలు ఉంటాయి. వాటిని బ్రోంకియోల్స్ లేదా వాయు గదులుగా పిలుస్తారు. మొత్తంగా మన ఊపిరితిత్తుల్లో సుమారు 4.80 కోట్ల (480 మిలియన్స్) వాయు గదులు ఉంటాయి. ఈ వాయు గదులకు కేశనాళికల (అత్యంత సన్నని రక్త నాళాల) ద్వారా రక్తం సరఫరా అవుతుంది.

మనం గాలిని లోపలికి పీల్చుకున్నప్పుడు అది ఈ వాయుగదుల్లోకి చేరుతుంది. అక్కడ రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ గాలిలోకి.. గాలిలోని ఆక్సిజన్ రక్తంలోకి మార్పిడి అవుతుంది. అనంతరం ఊపిరితిత్తుల్లోని గాలి నిశ్వాస ద్వారా బయటకు వెళ్లిపోతుంది. వాయుగదుల్లో ఆక్సిజన్ నిండిన రక్తం గుండెకు చేరుతుంది. అక్కడి నుంచి శరీరంలోని వివిధ అవయవాలకు పంప్ అవుతుంది. నిరంతరంగా జరుగుతూనే ఉండే ఈ ప్రక్రియనే శ్వాసక్రియగా పేర్కొంటాం.

### జాగ్రత్తలు చేపట్టకపోతే ఎన్నో సమస్యలు

మానవ శరీరంలో ప్రతి అవయవానికి సంబంధించి వ్యాధులు, ఇతర సమస్యలు తలెత్తిన తరహాలోనే ఊపిరితిత్తులకు సంబంధించి కూడా పలు రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇవి జన్యు సంబంధితమైనవి, శరీర నిర్మాణ లోపాలతో సమస్యలు కావొచ్చు, పొగతాగడం వంటి అనారోగ్యకరమైన అలవాట్లు, బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల కారణంగా ఏర్పడే ఇబ్బందులు వంటివి కూడా కావొచ్చు. ఇటీవలి కాలంలో ఆస్తమా, ఊపిరితిత్తుల కేన్సర్లు, ఇన్ఫెక్షన్లు, క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. మనం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అలాంటి సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు.

### విజృంభిస్తున్న ఆస్తమా..

ఇటీవలి కాలంలో ఆస్తమా బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. దీని బారిన పడడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. ఆస్తమా బారినపడిన వారి ఊపిరితిత్తుల్లోని వాయు మార్గాలు ఎర్రబడి కుచించుకుపోతాయి. దాంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. విపరీతమైన దగ్గు, ఛాతీలో నొప్పి వంటివి తలెత్తుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమాతో కోట్ల మంది బాధపడుతున్నారని.. ఒక్క అమెరికాలోనే సుమారు 25 లక్షల మంది ఆస్తమా బాధితులు ఉన్నారని శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇక భారతదేశంలోనూ చిన్న పిల్లల్లో పది శాతం మంది వరకు ఏదో ఒక స్థాయిలో ఆస్తమా బారిన పడుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో విటమిన్–డీ తక్కువగా ఉంటే ఆస్తమా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సరైన కారణాలు తెలియకపోయినప్పటికి ఉబ్బసం వల్ల ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ. శిశువుల్లో జన్యు లోపం వల్ల కూడా ఇది సంభవించవచ్చు. వేర్వేరు వ్యక్తులకు ఆస్తమా రావడానికి వేర్వేరు కారణాలు ఉంటాయి. అందువల్ల ఆస్తమాతో బాధపడుతున్నవారు తమ సమస్య ఏమిటన్నది కచ్చితంగా తెలుసుకుని చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. తరచూ జలుబు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతుంటే అది ఆస్తమా అయి ఉండవచ్చని ప్రాథమికంగా భావించవచ్చు. దీనిని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ఊబకాయం, శరీరంలో అధిక కొవ్వుతో బాధపడుతున్న వారు తొందరగా ఆస్తమా బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఆస్తమా సమస్యను పూర్తిగా నివారించగలిగే మందులు, చికిత్సా పద్ధతులేవీ ప్రస్తుతం అందుబాటులో లేవు. జాగ్రత్తలు మాత్రమే నివారణకు తోడ్పడతాయి. ఆస్తమా వస్తే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అయితే చిన్న పిల్లల్లో వచ్చే కొన్నిరకాల స్వల్పస్థాయి ఆస్తమాలకు మాత్రం తగిన చికిత్స తీసుకుంటే.. వారు పెద్దయ్యే కొద్దీ ఆస్తమా పూర్తిగా తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. అయితే వారు విపరీతమైన చలికి గురికావడం, దుమ్ము, కాలుష్యం వంటివాటికి దూరంగా ఉండడం అవసరం.

### ఊపిరితిత్తుల కేన్సర్..

ఇటీవలి కాలంలో ఊపిరితిత్తుల కేన్సర్లు పెరిగిపోతున్నాయి. పొగతాగే అల వాటుకు తోడు విపరీతంగా దుమ్మూ, ధూళితో కూడిన పరి సరాల్లో ఉండేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నారు.

స్త్రీలలో కంటే పురుషుల్లో కేన్సర్ ఎక్కువగా కనిపిస్తున్నట్లు అమెరికాలోని మేయో క్లినిక్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికాలో ఊపిరితిత్తుల కేన్సర్ విజృంభణపై వారు పరిశోధన చేశారు. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఊపిరితిత్తుల కేన్సర్లు, రావడానికి కారణమైన అధ్యయనాలను పరిశీలించి క్రోడీకరించారు. పొగతాగే అలవాటు, ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు వంటి పొగ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పనిచేసేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నట్లు తేల్చారు. ఈ కేన్సర్ బారిన పడితే దగ్గుతున్నప్పుడు నోట్లో నుంచి రక్తం రావడం, ఛాతీ నొప్పి, బరువు తగ్గడం, తల నొప్పి, ఎముకల నొప్పి, గొంతు నొప్పి వంటివి కనిపిస్తాయి. వీటితోపాటు దీర్ఘకాలంగా దగ్గు ఉండడం, శ్వాస తీసుకోవడం, వదలడంలో ఇబ్బందిగా ఉండడం, ఆకలి మందగించడం, గొంతు బొంగురు పోవడం, అలసట, బలహీనంగా తయారవడం, ఏదైనా తినేటప్పుడు మింగడానికి కష్టమవడం వంటి లక్షణాలు ఉంటాయి.

### ఈ కేన్సర్లు మూడు రకాలు.. ఎన్నో కారణాలు...

ఊపిరితిత్తుల కేన్సర్ ను పల్మనరీ కార్సినోమా అని కూడా అంటారు. ముఖ్యంగా మూడు రకాల ఊపిరితిత్తుల కేన్సర్లు ఉన్నాయి. ఒకటి స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎస్ సీఎల్ సీ), రెండోది నాన్–స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎన్ఎస్ సీఎల్ సీ), మూడోది మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్. ఇందులో స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ ఎక్కువగా వస్తుంది. మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్ చాలా అరుదుగా వస్తుంది. ఊపిరితిత్తుల కేన్సర్ కు ప్రధాన కారణం పొగతాగే అలవాటే. ముఖ్యంగా చైన్ స్మోకర్లు, బీడీలు వంటివి తాగేవారికి ప్రమాదం ఎక్కువ.

ఇంట్లో పొగతాగే వారి నుంచి పొగతాగని వారికి (సెకండ్ హ్యాండ్ స్మోకింగ్) దాని ప్రభావం పడే అవకాశాలు ఎక్కువ. అలాంటిచోట పొగతాగని వారికి కూడా కేన్సర్ రావడానికి 20 నుంచి 30 శాతం అవకాశాలు ఉంటాయి.

గాలి కాలుష్యం కారణంగా కూడా కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ముఖ్యంగా దుమ్ము, ధూళి, విష రసాయనాలు ఎక్కువగా ఉండే చోట నివసించేవారికి, అలాంటి చోట పనిచేసేవారికి కేన్సర్ వస్తుంది.

అమెరికా నేషనల్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ (ఎన్ సీఐ) అధ్యయనం ప్రకారం.. కుటుంబంలో ఎవరికైనా కేన్సర్ ఉంటే తర్వాత జనరేషన్ కు కూడా వచ్చే అవకాశం ఉంది.

### నివారణ, చికిత్స మార్గం

వ్యాధి తీవ్రతను బట్టి కేన్సర్ కు వివిధ దశల్లో చికిత్సను అందిస్తారు.– శస్త్రచికిత్స సమయంలో కేన్సర్ సోకిన కణజాలాన్ని తొలగిస్తారు. ఒకవేళ తీవ్రత ఎక్కువగా ఉంటే కేన్సర్ సోకిన ఊపిరితిత్తి భాగాన్ని పూర్తిగా తొలగిస్తారు.

కీమోథెరపీ చికిత్స కూడా ఉంటుంది. కొన్ని రకాల ఔషధాలను ఉపయోగించి కేన్సర్ కణాలను చంపుతారు. దీన్ని ఇంజక్షన్ రూపంలో ఇస్తారు. దీనికారణంగా శరీరం మొత్తం రసాయన ఔషధాల ప్రభావానికి గురవుతుంది.

రేడియేషన్ అనేది కేన్సర్ కణాలను చంపడానికి ఉపయోగించే పవర్ ఫుల్ పక్రియ. కేన్సర్ సోకిన భాగాలకు నేరుగా రేడియేషన్ కిరణాలను పంపించి.. కేన్సర్ కణాలు నాశనమయ్యేలా చేస్తారు. ఇది కాస్త క్లిష్టమైన ప్రక్రియ.

టార్గెటెడ్ డ్రగ్ థెరపీ అని కొత్త రకం కేన్సర్ చికిత్సను ఇటీవల శాస్త్రవేత్తలు అభివ ృద్ధి చేశారు. దీనిలో నేరుగా కేన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకుని పనిచేసే ఔషధాలను శరీరంలోకి ఎక్కిస్తారు. ఈ తరహా చికిత్స కేన్సర్ కణాలను నాశనం

చేయడంతోపాటు కొత్తగా కేన్సర్ కణాలు ఏర్పడకుండా నియంత్రిస్తుంది.

### సీవోపీడీ..

ఊపిరితిత్తుల్లో వచ్చే దీర్ఘకాలిక వ్యాధిని క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ (సీవోపీడీ) అంటారు. ఊపిరితిత్తుల క్షీణత కారణంగా ఇది సంభవిస్తుంది. వాయు నాళాలు, వాయు గోళాల (గదులు) వాపు వ్యాధులను సీవోపీడీలుగా గుర్తిస్తారు. సీవోపీడీ మరణాల్లో దాదాపు 80 శాతం నుంచి 90 శాతం మంది పొగతాగడం కారణంగానే సంభవిస్తున్నట్లు అమెరికన్ కేన్సర్ సొసైటీ పేర్కొంది. తొలిదశలోనే ఈ సమస్యను గుర్తిస్తే.. ఔషధాలు, తగిన జాగ్రత్తల ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ వ్యాధి ముదిరితే ఒక్కోసారి ఊపిరితిత్తుల మార్పిడి చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం ఉండదని వైద్యులు తెలిపారు. అమెరికాలో సీవోపీడీ వ్యాధితో దాదాపు కోటి మంది బాధపడుతున్నట్లు అంచనా.

### ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్లు..

ఊపిరితిత్తులకు సంబంధించిన న్యుమోనియా వంటి అంటు వ్యాధులు సాధారణంగా వైరస్ వల్ల సంభవిస్తాయి. అంతేకాకుండా శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వల్ల కూడా ఊపిరితిత్తుల్లో ఇన్ ఫెక్షన్ రావచ్చు అని ఒహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. దీని లక్షణాలు లింఫ్ గ్రంథుల వాపు, దగ్గులో రక్తం రావడం, నిరంతర జ్వరం వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. అధిక బరువు కూడా ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. బరువు అధికంగా ఉండటం వల్ల శ్వాస తీసుకోవడానికి ఎక్కువ శక్తి అవసరమవుతుందన్నారు.

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా సిగరెట్లు, బీడీల వంటివి తాగడం మానేయాలి. సిగరెట్ లో ఉండే 7 వేల రసాయనాలు ఊపిరితిత్తుల్లోని 70 శాతం కణాలను నాశనం చేస్తుంది. మాములు వ్యక్తుల కంటే పొగ తాగే వారిలో కేన్సర్ వచ్చే అవకాశాలు 15 నుంచి 30 శాతం అధికంగా ఉంటుంది. సిగరెట్ లు తాగడం మానేస్తే చాలా వరకు కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చని అమెరికన్ లంగ్ అసోసియేషన్ సీనియర్ వైజ్ఞానిక సలహాదారు, పల్మనరీ నిపుణుడు డాక్టర్ నార్మన్ ఎడెల్మాన్ చెప్పారు. మన జీవనశైలిలో కొన్ని రకాల మార్పులు చేస్తే కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చు. సిగరెట్లు మాత్రమేగాకుండా పొగాకుకు సంబంధించిన ఇతర ఉత్పత్తుల నుంచి కూడా దూరంగా ఉండాలి. దుమ్ము, ధూళికి లోనుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కాలుష్య భరిత ప్రాంతాల్లో పనిచేయాల్సి వస్తే.. తగిన మాస్కులు వినియోగించాలి.

ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నవారు.. తప్పకుండా కేన్సర్ పరీక్షలను చేయించుకోవాలి. ఆల్కాహాల్ ఎక్కువగా తాగడం వల్ల కూడా ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది.

## విటమిన్ బి6 మనకు ఎందుకు అవసరమంటే..?



మన శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి6 కూడా ఒకటి. దీన్నే పైరిడాక్సిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్. మన శరీరంలో అనేక పనులకు ఈ విటమిన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రోటీన్లు, ఫ్యాట్స్, కార్బొహైడ్రేట్ల మెటబాలిజంకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి విటమిన్ బి6 ఎంతో అవసరం ఉంటుంది. అయితే ఈ విటమిన్‌ను మన శరీరం స్వతహాగా తయారు చేసుకోలేదు. కనుక ఆహార పదార్థాల ద్వారానే మనం దీన్ని పొందాల్సి ఉంటుంది. ఇక విటమిన్ బి6 మనకు తగినంతగా లభించకపోతే పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. చర్మంపై దద్దుర్లు వస్తాయి. పెదవులు పగులుతాయి. నాలుక, నోటి పూత వస్తుంది. డిప్రెషన్‌తో ఉంటారు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. నిస్సత్తువగా, అలసిపోయినట్లుగా ఫీలవుతారు. చేతులు, పాదాల్లో గుండు పిన్నులతో గుచ్చినట్లు అనిపిస్తుంది. కొందరికి ఫిట్స్ కూడా వస్తాయి. అయితే విటమిన్ బి6 ఉన్న ఆహార పదార్థాలను తరచూ తీసుకుంటే పైన చెప్పిన అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

విటమిన్ బి6 మనకు ఎక్కువగా చేపలు, పిస్తాపప్పు, అరటిపండ్లు, అవకాడోలు, చికెన్, మటన్ లివర్, పాలకూర తదితర ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా విటమిన్ బి6 లోపం రాకుండా చూసుకోవచ్చు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, కంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.




సాధారణంగా మనిషి చనిపోయాక మ ృతదేహం కదలకుండా ఉండిపోతుంది. అవయవాలన్నీ క్రియారహితం అయి మానవ అస్థిపంజరం నిశ్చేష్ట స్థితిలోకి వెళ్లిపోతుంది. ఇది అందరికి తెలిసిన విషయమే. అయితే మనిషి చనిపోయాక మ ృతదేహం విశ్రాంతదశలో ఉండకుండా కదలికలు ఉంటాయట. చనిపోయిన తర్వాత మ ృతదేహంలో సుమారు ఏడాది వరకు కదలికల ఉంటాయని ఆస్ట్రేలియాకు చెందిన సీక్యూ యూనివర్సిటీ క్రిమినాలజీ విభాగం గ్రాడ్యుయేట్ ఎలిసోన్ విల్సన్ అంటున్నారు. సుమారు 17 నెలల వరకు మానవ మ ృతదేహంలో ఏర్పడుతున్న కదలికలకు సంబంధించిన ఫొటోలను తీశారు. ఆ ఫొటోలపై అధ్యయనం జరిపిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నారు. చనిపోయినపుడు దగ్గరగా ముడుచుకున్న చేతులు క్రమక్రమంగా మళ్లీ బయటకు రావడాన్ని తాము జరిపిన ఓ అధ్యయనంలో గమనించామని విల్సన్ చెప్పారు. దీనికి సంబంధించిన అధ్యయనాల కోసం విల్సన్ ప్రతీ నెల కైర్న్ నుంచి సిడ్నీకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లొచ్చేవారట.

70 మ ృతదేహాల్లో ఎంపిక చేయబడిన ఓ శవాన్ని ఆస్ట్రేలియన్ ఫెసిలిటీ ఫర్ టఫోనొమిక్ ఎక్స్ పరిమెంటల్ రీసెర్చ్ (ఆఫ్టర్) సెంటర్ లో ప్రత్యేకంగా నిల్వ ఉంచారు. ఈ సెంటర్ సిడ్నీ ఔటర్ ప్రాంతంలోని ఫారెస్ట్ లో ఉంటుంది. పోస్టుమార్టం సంబంధించిన అధ్యయనాలు, పరిశోధనలు ఆఫ్టర్ లో జరుగుతుంటాయి. చనిపోయిన సమయం నుంచి డెత్ లాప్స్ కెమెరాల సాయంతో విల్సన్ ఆమె సహచరులు మానవ మ ృతదేహంలో ఎలాంటి కదలికలున్నాయని నమోదు చేశారట. పోస్టుమార్టం సమయంలో సునిశిత పరిశీలన మరణానికి సంబంధించిన తప్పుడు కారణాలు, నేర ద ృశ్యాలను తప్పుదోవ పట్టించకుండా ఉపకరిస్తాయని తెలుసుకున్నట్లు చెప్పారు. మనిషి చనిపోయిన తర్వాత శరీరం కదలిక లేకుండా ఉండటం గురించి తెలుసుకోవాలని తనకు చిన్నప్పటి నుంచి ఆసక్తికరంగా ఉండేదని ఎలిసోన్ విల్సన్ అన్నారు.